https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 బుధవారం అక్టోబర్ 04-2023 https://vijayamdaily.com




## ఖమ్మాన్ని సంకల్పంతో

# అభివృద్ధి చేసా..!



- గొంగళి పరుగులాంటి ఖమ్మాన్ని సీతాకోకచిలుకలా మార్చాం
- రూ. వేలకోట్ల నిధులతో అభివృద్ధి చేశా
- మురికికూపంలా వున్న గోల్లపాడు చానల్ ని సుందరంగా చేశా
- మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా, గ్రామాల రోడ్లను బీటీ రోడ్లు వేశా
- చేసింది కొండంతా.. చేయాల్సి ఇంకా ఉంది..అన్ని పూర్తి చేస్తా
- ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో అభివద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

మీగతా 4లో



## నేనున్నా.. ముందుకు

# రాండీ..

- ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు
- వైరాలో మదన్ లాల్ గెలుపు ఖాయం
- వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే..
- పార్టీ ఏన్కూరు మండల ముఖ్య నాయకులు, - కార్యకర్తల సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ

3లో..

## ఖమ్మంలో

# మంత్రికి షాక్..

## కాన్వాయ్‌ని అడ్డుకున్న నిరుపేదలు

- నిరుపేదలు-పోలీసుల మధ్య తోపులాట
- బీఆర్ఎస్ నేతలు మాపై చేతులేశారని ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు
- గంట పాటు ఉద్రిక్తత
- పోలీసుల సహాయంతో బయటకు వెళ్లిన కాన్వాయ్
- మహిళలపై దాడిని ఖండించిన కాంగ్రెస్ నేతలు
- ప్రశ్నిస్తే దాడి చేస్తారా..? అంటూ పొంగులేటి ఆగ్రహం
- విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పట్టుబడుతున్న కాంగ్రెస్ నేతలు

మీగతా 2లో



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

ఖమ్మం నగరంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు షాక్ తగిలింది.. ఖమ్మంను అన్ని రంగాల్లో అభివద్ధి చేసి ఒక తిరుగులేదనుకుంటున్న సందర్భంలో కొందరు మహిళలు తన కాన్వాయ్ ను అడ్డుకుని హల్ చల్ చేశారు.. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు విషయంలో అవకతవకలు జరిగాయని, అర్హులకు అందలేదని బాధితులు, నిరుపేద మహిళలు మంత్రి పువ్వాడ అజయ్ ప్రయాణిస్తున్న కాన్వాయ్‌ని అడ్డుకున్నారు.



## నువ్వేదో పొడుస్తావని

# నిన్ను గెలిపించలేదు

- కష్టకాలంలో అండగా ఉంటానని అనుకున్నారు..కానీ నమ్మకాన్ని అమ్మశావు
- డబ్బే.. రాజకీయాలలో ప్రాధాన్యం కాదు
- బెదిరించి పార్టీ మార్పిస్తే.. నీ వెంట ఉంటారా..?
- ఎమ్మెల్యే కందాళ పై మండిపడిన పొంగులేటి
- కర్ణాటకలో నిలబెట్టుకున్నాం... తెలంగాణలోనూ నిలబెట్టుకుంటాం...!
- నేలకొండపల్లిలో ఆ పార్టీ మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం

మీగతా 4లో



(కూసుమంచి/నేలకొండపల్లి-విజయం న్యూస్)

నువ్వేదో పికుతావని, పొడుస్తావని కాదు..అండగా ఉంటానని, అందుకుంటా వని, మావోడివని పాలేరు నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి గెలిపిస్తే.. వాళ్ళు ఆశయాన్ని, వాళ్ళ ఆశను, వాళ్ళ లక్ష్యాన్ని

# ఖమ్మంలో మంత్రికి షాక్



(మొదటిపేజీ తరువాయి..)

దీంతో పోలీసులకు, మహిళలకు మధ్య తోపులాట జరిగింది.. బీఆర్ఎస్ నాయకులు మధ్యలో కల్పించుకోవడంతో మహిళలకు,నిరసన కారులకు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది.. సుమారు గంట పాటు ఉద్రిక్తత వాతావరణం నేలకొంది. ఈ క్రమంలో పోలీసులు కల్పించుకుని నిరసన చేస్తున్న మహిళలను అడ్డు తొలగించి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు దారి ఇవ్వగా ఆయన వెళ్లిపోయారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం నగరంలోని 8వ డివిజన్ పరిధిలో వైఎస్ఆర్ నగర్ కాలనీలో ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగింది.. నగరంలోని 8వ డివిజన్ వైఎస్సార్ నగర్ లో రూ. 580.80 లక్షలతో నిర్మించిన 91 డబుల్ బెడ్ రూం ఇళ్లు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. కాగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు విషయంలో తీవ్ర అవకతవకలు జరిగాయని కొందరు ఇండ్లు రానీ బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అందరి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హామినిచ్చి తిరిగి వెళ్లిపోతుండగా బాధిత మహిళలు మంత్రి ప్రయాణిస్తున్న కాన్వాయ్ ని అడ్డుకున్నారు. మహిళలు అడ్డుపడి కదలనివ్వకుండా చేశారు. దీంతో పోలీసులు కల్పించుకుని మహిళలను అడ్డుతప్పించే ప్రయత్నం చేయగా తోపులాట జరిగింది. కొంత నచ్చజెప్పే ప్రయత్నం జరుగుతుండగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళల వద్దకు వచ్చి గట్టిగా బెదిరించే ప్రయత్నం చేయడంతో తోపులాట కాస్త ఘర్షణకు దారితీసింది. మహిళలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తోపులాడుకున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్పించుకోవడంతో అక్కడ రచ్చరచ్చగా మారింది.బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ గా మారిపోయింది. దీంతో తోపులాట, ఘర్షణలో మహిళలు కిందపడిపోయారు. మోటర్ సైకిళ్లు కిందపడిపోయాయి. కొంత మందికి స్వల్పగాయాలైయ్యాయి. కాగా సమాచారం అందుకున్న పోలీసులు కొంత మంది వచ్చి అడ్డుకున్న మహిళలను, నిరుపేదలను పక్కకు తొలగించి మంత్రిని అక్కడ నుంచి పంపించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వైఎస్ఆర్ నగర్ కాలనీలో 5వేలకు పైగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేశారని, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆ జెండా పట్టుకుని తిరిగే వారికి మాత్రమే ఇండ్లు ఇస్తున్నారని ఆరోపించారు. అర్హత కల్గిన ఏ ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని, లంచాలు ఇచ్చిన వారికి మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారని ఆరోపించారు. సమగ్ర విచారణ జరిపి నిరుపేదలకు, అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరారు.

### డివిజన్ కార్పోరేటర్ లేకుండానే ప్రారంభోత్సవం

ఖమ్మం నగరంలోని 8వ డివిజన్ పరిధి, వైఎస్ఆర్ నగర కాలనీలో నూతనంగా నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రోటోకాల్ రగడ చిచ్చు రేపింది. ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరు కాగా, స్థానిక కార్పోరేటర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన లకావత్ సైదులు ను పిలవకుండానే ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ముగించారు. అక్కడికి వచ్చిన కార్పోరేటర్ ఇదేంటని ప్రశ్నించగా ఆయన్ను బీఆర్ఎస్ నేతలు నెట్టేశారని కార్పోరేటర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించకపోవడంతో పాటు తప్పులు జరుగుతున్నాయని ప్రశ్నించిన వారిపై మహిళలపై దాడి చేయడం అమానిషమని ఆరోపించారు.



## నిగ్గదీస్తే దాడి చేస్తారా...?

### తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వైఎస్సార్ కాలనీలో అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించలేదని నిలదీసిన వారిపై మంత్రి పువ్వాడ అనుచరులు, పోలీసులు దాడి చేయడాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖండించారు. జాబితాలో ఉన్న కొంతమంది అర్హుల పేర్లను మాయం చేశారని ఆరోపిస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్, కొంతమంది దళిత, గిరిజన మహిళలు, యువకులు, స్థానికులు మంత్రి అజయ్ ని నిగ్గదీస్తే వారి పై దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పోలీసులు గులాబీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. నిరసనకారులపై దాడి చేసి తీవ్రంగా గాయపరచడమే కాకుండా తిరిగి వారిపైనే కేసులను పెట్టడం సమంజసం కాదని తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం కనీసం స్థానిక కాంగ్రెస్ కార్పొరేటర్కు సమాచారం ఇవ్వక పోవడం దారుణమన్నారు. ఆరోపణలకు వివరణ ఇవ్వాల్సింది పోయి నిగ్గదీసిన వారిపై దాడి చేయడం భావ్యం కాదని పేర్కొన్నారు. ఈ ఘటనకు మంత్రి పూర్తి బాధ్యత వహిస్తూ.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. విచారణ చేయించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని, లేని పక్షంలో ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. అదే విధంగా తమ పార్టీ నేతలు, స్థానికులపై అక్రమంగా పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## పేదలు ప్రశ్నిస్తే దాడి చేస్తారా..?

### విలేకర్ల సమావేశంలో ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు జావిద్

నిరుపేదలకు ఇండ్లు రాలేదని, ఇండ్ల పంపిణిలో అవకతవకలు జరిగాయని, అక్రమాలు జరిగాయని, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు రాలేదని మహిళలు మంత్రిని అడిగే ప్రయత్నం చేస్తే ఆ బాధిత మహిళలపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడి చేయడం హేయమైన చర్య అని, ఇది దేశ సమాజానికే సిగ్గుచేటని ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, పిసిసి సభ్యులు మహ్మద్ జావేద్ ఆరోపించారు. ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం లో వైఎస్ఆర్ కాలనీ లో 5వేల ఇండ్లకు పట్టాలు ఇచ్చారని, ఆ డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ గా ఎన్నికైన సైదులు నాయక్ పై కక్ష సాధింపు చర్యలలో భాగంగా మంత్రి పువ్వాడ అజయ్ కావాలనే బుధవారం ఇళ్ల పట్టాల వంపిణీ లో దాడి చేయించారని ఆరోపించారు. అవకతవకలు జరిపి మాకు న్యాయం జరిగేలా చేయాలని ప్రాధేయ పడుతున్న కార్పొరేటర్ పై, నిరుపేద ఎస్సీ,ఎస్టీ మహిళలపై రౌడీ మూకలతో, అధికారాన్ని అడ్డపెట్టుకుని పోలీసులతో దౌర్జన్యానికి ఒడికట్టారని ఆరోపించారు. మహిళలపై, కార్పోరేటర్ పై దాడి చేయడాన్ని ఏమంటారని, ఎవరు వారిపై చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. ఇలాంటి ఎన్నో బెదిరింపులు కాంగ్రెస్ చూసిందని, వారి ఆటలు ఇక ముందు సాగవని ఖమ్మం నియోజకవర్గ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఇది ఏమిటీ అని ప్రశ్నించిన కార్పొరేటర్ మీద మంత్రి అనుచరులు, పోలీస్ యాత్రంగం దౌర్జన్యానికి పాల్పడి, దాడికి దిగారు. అర్హులు కల్గిన వారికి డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలి అని, వారికీ న్యాయం చెయ్యాలని కార్పొరేటర్ ధర్నాకు దిగారని అన్నారు. ప్రజాస్వామ్య భారతదేశంలో న్యాయం కోసం, ప్రజలు ప్రశ్నిస్తే, అధికార దాహంతో జిల్లా మంత్రి, పోలీస్ ఆదికారులను అడ్డుపెట్టుకొని దాడికి పోల్పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనంతరం బాధితులు జ్యోతి, కందుల బుచ్చి బాబు, రమా, సోనీ లు మాట్లాడుతూ రక్షణ కల్పించాల్సిన పోలీసులు సైతం మంత్రి ఆదేశాలతో పేద ప్రజలపై విచక్షణా రహితంగా వ్యవరించారని పాత్రికేయులు ముందు వాపోయారు. ఈ ప్రెస్ మీట్ లో కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, రఫేదా బేగం, పల్లెబోయిన భారతి చంద్రం, మిక్కిలినేని మంజుల నరేందర్, కొప్పెర సరితఉపేందర్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, ముస్తఫా,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, స్వరూప, కొత్తపల్లి పుష్ప, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర ఐఎన్టీయుసీ అధ్యక్షులు నరాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పొ రేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# నేనున్నా..ముందుకు రాండీ..



**ఏన్కూరు, అక్టోబర్ 03(విజయంన్యూస్):**

రాబోయే ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు... ప్రతి బూత్ లో వచ్చే మెజార్టీ సీఎం కేసీఆర్ వద్ద మనందరి గౌరవాన్ని మరింతగా పెంచుతుందని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం ఏన్కూరు లో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాణోత్ సురేష్ అధ్యక్షతన కమ్మ వారి కల్యాణ మండపంలో జరిగిన పార్టీ ఏన్కూరు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో నామ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. వైరాలో మదన్ లాల్ గెలుపు ద్వారా ప్రత్యర్థులకు చెక్ పెట్టాలని కోరారు. చిన్న చిన్న సమస్యలుంటే నేను చూసుకుంటాను... ప్రతి ఒక్కరూ సమైఖ్యంగా ఎన్నికల కురుక్షేత్రంలోకి దిగి, బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. రైతు బిడ్డగా క్షేత్ర స్థాయిలో ఎన్నో కష్టాలు దగ్గరగా చూశాను.. కేసీఆర్ రాష్ట్రాన్ని ఆకు పచ్చ తెలంగాణా గా మార్చి, రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా చేయడం ఒక చరిత్ర అన్నారు. నాడు ఎక్కడ చూసినా కరెంట్ కోసం విద్యుత్ సబ్ స్టేషన్లు వద్ద ధర్నాలు జరిగేవన్నారు. సాగు, తాగు నీటి కోసం పోటీపడి ధర్నాలు చేసేవారని, కానీ నేడు ఆ పరిస్థితిని పూర్తిగా మార్చివేసిన ఘనత కేసీఆర్ ది అన్నారు. నాడు కూలి పనుల కోసం రాష్ట్రం నుంచి 20 లక్షల మంది బడుగు, బలహీన వర్గాల వారు దుబాయ్, ఇతర గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన దుస్థితి ఉండేదని, కానీ నేడు 12 రాష్ట్రాల నుంచి 25 లక్షల మంది తెలంగాణా కు వచ్చి, పనులు చేసుకుంటూ బతకడం చరిత్ర అన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, మూడోసారి కూడా కేసీఆర్ సీఎం అవుతారని, ఇందులో డౌటే లేదని స్పష్టం చేశారు.ప్రతి ఇంటికెల్లి సంక్షేమ పథకాలు వివరించి, ప్రజల్ని చైతన్యం చేసి, బీఆర్ఎస్ కు ఓటేసేలా శ్రమించాలని నామ నాయకులకు,



కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## కలసి కట్టుగా ముందుకు....

ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మాట్లాడుతూ వలస పాలనలో ఎన్నో కష్టాలు పడి, నష్టపోయిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అద్భుతంగా అభివృద్ధి చేసిన కేసీఆర్ కు అండగా ఉండి, పార్టీ అభ్యర్థి మదన్ లాల్ ను గెలిపించుకుందామని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఐకమత్యంగా ముందుకు సాగుదామన్నారు. కేసీఆర్ వల్ల మన గౌరవం ఎంతో పెరిగిందని, మరింత అభివృద్ధి కావాలన్నా... ఉన్న సంక్షేమ పథకాలు కొనసాగలన్నా మళ్లీ కేసీఆర్ సీఎం కావాలన్నారు. తాను , మదన్ లాల్ బావ బామ్మర్దులుగా సమైక్యంగా ముందుకు సాగి, వైరా సీటును గెల్చుకుంటామని రాములు నాయక్ అన్నారు.

## వైరా బీఆర్ఎస్ దే ...

పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ వైరా లో బీఆర్ఎస్ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని , ఇప్పటికే గెలుపు ఖాయమైందన్నారు. నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే రాములు నాయక్ దశ దిశ నిర్దేశకత్వంలో అంతా కలసి కట్టుగా ముందుకు సాగి, సీటు గెలిచి, కేసీఆర్ కు బహుమతిగా ఇస్తామన్నారు. కార్యకర్తలను కడుపులో పెట్టుకొని, కాపాడుకుంటానని మదన్ లాల్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు,ఏన్కూరు జెట్పీటీసీ బాదావత్ బుజ్జి, సొసైటీ అధ్యక్షులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, రైతు నాయకులు మేడా ధర్మారావు,లచ్చగూడెం ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఏన్కూరు సర్పంచ్ చిర్రా రుక్మిణీ, సర్పంచ్ లు భూక్యా శివ, ప్రసాద్, బాలాజీ తో పాటు ముత్యాల భద్రమ్మ, నామ వెంకయ్య, పొన్నం హరికృష్ణ,జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలపై నామ సమీక్ష

ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మండల నాయకులు, గ్రామ స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేకించి భేటీ అయి, ఎన్నికల గురించి, బూత్ స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా వారిని రానున్న ఎన్నికలకు సన్నద్ధం చేశారు. ప్రతి బూత్ లో పార్టీ అభ్యర్థికి మంచి మెజార్టీ వచ్చేలా శ్రమించాలని నామ ఈ సందర్భంగా నాయకులకు దిశా నిర్దేశం చేశారు.

## నామకు ఘన స్వాగతం

ఈ సందర్భంగా ఏన్కూరు లో ప్రజలు ఎంపీ నామ నాగేశ్వరరావు కు, ఎమ్మెల్యే రాములు నాయక్ కు, అభ్యర్థి మదన్ లాల్ పై పూల జల్లు కురిపించి, ఘన స్వాగతం పలికి, బ్రహ్మరథం పట్టారు. ప్రధాన వీధుల గుండా కొనసాగిన ర్యాలీకి అనూహ్య స్పందన లభించింది. ఎంపీ నామ నాగేశ్వరరావు ఎన్నికల రథంపై ఉండి ప్రజలకు అభివాదం చేస్తూ సమావేశ మందిరం వరకు కొనసాగారు.



## హలో గౌడ..చలోనిర్మల్ జనగర్జన సభకు హాజరైన జిల్లా నేతలు

**(ఖమ్మం-విజయంన్యూస్)**

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ ఆధ్వర్యంలో హలో గౌడ్.. చలో నిర్మల్.. గౌడ జన గర్జన సభకు ఖమ్మం జిల్లా మోకుదెబ్బ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మంద రామారావు, గౌడ్ రాష్ట్ర కార్యదర్శి బండి నాగేశ్వరావు గౌడ్, జిల్లా సెక్రటరీ జనరల్ మరికంటి వెంకటేశ్వర్లు గౌడ్, బోనకల్ మండల అధ్యక్షుడు బంధం వీరబాబు గౌడ్, బోనకల్ మండల ఉపాధ్యక్షుడు బోయినపల్లి భానుగౌడ్, ఖమ్మం జిల్లా నాయకులు మంద గోపి గౌడ్ ,బుర నరేష్, గోపి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పాలేరు ఎమ్మెల్యే ఆఫీస్ ఎదుట దళితుల ధర్నా

### అర్హులైన దళితులకు దళితబంధు ఇవ్వాలని డిమాండ్

### ఎమ్మెల్యే కందాళకు వినతి చేసిన దళిత సంఘం నాయకులు

**(కూసుమంచి-విజయం న్యూస్)**

పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు దళిత బంధు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి పాలేరు నియోజవర్గ దళితులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు నిరసన తెలియజేశారు. నియోజకవర్గంలో అర్హులైన అందరికి దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అంద జేయడం జరిగింది. తెలంగాణలోని ఎంతో ఐక్యత ఉన్న పాలేరు నియోజవర్గంలో దళిత బంధు అమలు చేయడంలో స్థానిక ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి విఫలం అయ్యారని ఆరోపించారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి దళిత బందు కొన్ని నియోజ కవర్గాలకు పరిమితం అయిపోయిందని, పాలేరు నియోజవర్గంలో కొన్ని గ్రామాలకే ఈ దళితుబంధు మంజూరు చేయబడ్డదని.. మిగతా గ్రామాలలో ఒక్క కుటుంబానికి కూడా దళిత బంధువుని అమలు చేయలేదన్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పాలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్నటువంటి దళిత కుటుంబాలకు దళిత బంధు అమలు చేయాలని కోరుతున్నాం

# నేలపట్లలో బీఆర్ఎస్‌లోకి 38 కుటుంబాలు

## పార్టీ కండువ కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్యే కందాళ...

**(కూసుమంచి-విజయంన్యూస్)**

పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల క్యూ రోజురోజుకు పెరుగుతున్నట్లే కనిపిస్తోంది. ప్రతి రోజు ఏదో ఒక గ్రామానికి చెందిన వారు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఇటీవలే నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన మేజర్ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్ బీఆర్ఎస్ లో చేరగా, కూసుమంచి మండలంలో కూడా భారీగా చేరికలు జరుగుతున్నాయి. ప్రస్తుతం మంగళవారం కూసుమంచి మండలం నేలపట్ల గ్రామం



లోని వివిధ పార్టీలకి చెందిన 38 కుటుంబాలు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యమని, పాలేరులో బీఆర్ఎస్ జెండా ఎగరేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే గెలుపు ఖాయమైందని, మెజారిటీ కోసమే పనిచేయాల్సి ఉంటుందన్నారు. పార్టీలోకి వచ్చేవారిని కచ్చితంగా అదుకుంటానని హామినిచ్చారు.

### దేవాలయాలకు ఆర్థిక చేయూత

కూసుమంచి మండలం మునిగేపల్లి గ్రామస్థుల కోరిక మేరకు శ్రీ కంఠమహేశ్వరస్వామి, ముత్యాలమ్మ తల్లి దేవాలయాలకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి విరాళాలు అందించారు. ఆ నగదును గ్రామస్థుల సమక్షంలో ఎమ్మెల్యే కందాళ అందజేశారు. అలాగే అగ్రహారం గ్రామంలో ముత్యాలమ్మ తల్లి దేవాలయానికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేకంగా విరాళాలు అందిజేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు వచ్చిన కందాళ ఉపేందర్ రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. పూలవర్షం కురిపించారు.



# ఖమ్మాన్ని సంకల్పంతో అభివృద్ధి చేసా..!

ఖమ్మం, అక్టోబర్ 3(విజయం న్యూస్):

గొంగళిపురుగులా వున్న ఖమ్మాన్ని సీతాకోకచిలుకలా మార్చానని, మురికి కూపంగా వున్న గోళ్లపాడు చానల్ని సుందరంగా చేశానని, మట్టి రోడ్లను సీసీ రోడ్లుగా, గ్రామలకున్న రోడ్లను మండలానికి విస్తరిస్తూ బీటీ రోడ్లు నిర్మాణం చేశానని, వేలాధి మందికి కల్యాణ లక్ష్మి, షాదిముభారక్ చెక్కులను అందజేశాను. వందల పార్కులను నిర్మాణం చేశాను. వందలాధి మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందించాను. వందలాధి మందికి ఇండ్ల స్థలాలకు పట్టాలిచ్చాను. వేలాధి మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేశాను.. ప్రతి వాడకు వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్లు, పార్కులు, ఒపెన్ జిమ్ నిర్మాణం చేశాను. అద్భుతమైన లకారం పార్కును నిర్మాణం చేశాను. ఇంతకంటే ప్రజలకు కావాల్సిందేమి లేదనుకుంటున్నాను. చేసింది కొండంతా అయినప్పటికి ఇంకా చేయాల్సింది మిగిలే ఉంది.. ప్రజలకు ఏ సమస్య వచ్చిన నాకు చిన్న అవకాశం వచ్చిన వాటిని పరిష్కరిస్తున్నానని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని పలు డివిజన్ లలో రూ. 2.48 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో 4వ డివిజన్ రాజీవ్ నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 15 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, 34వ డివిజన్ రంగనాయకుల గుట్ట వద్ద మున్సిపల్ సాధారణ నిధులు రూ. 63.99 లక్షలతో నిర్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పార్క్ ప్రారంభోత్సవం, స్పోర్ట్స్ కిట్స్, టీ షర్ట్స్ లను పంపిణీ, 30వ డివిజన్ సుందరయ్య నగర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 30 లక్షల నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఎస్డిఎఫ్ నిధులు రూ. 90 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులకు శంకుస్థాన, 51, 52వ డివిజన్ సరిత క్లినిక్ సెంటర్ నందు ఎల్ఆర్ఎస్ నిధులు రూ. 50 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో ఇప్పటికే అన్ని రోడ్లు, కాల్వలు పూర్తి చేయడం జరిగిందని, ఇంకా మిగిలి ఉన్న అరకొర పనులు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. మురికికూపంలా వున్న గోల్లపాడు చానల్ ని సుందరంగా చేశామన్నారు. గోల్లపాడు చానల్ లో 10 పార్కులు ఏర్పాటుచేసి, తెలంగాణ వైతాళికుల పేర్లు పెట్టామన్నారు. 11 కి.మీ. మేర గోల్లపాడు చానల్ అద్భుతంగా తీర్చిదిద్దామన్నారు. రూ. 106 కోట్ల ఖర్చుతో అండర్ డ్రైనేజి, ప్రకాష్ నగర్ దగ్గర ఎస్టిపి నిర్మించి, మురుగునీటిని ట్రీట్ చేసి, మున్నేరులో వదులుతున్నట్లు ఆయన అన్నారు. యువత ఫిట్ గా వుండాలనే ప్రభుత్వ సంకల్పంతో పల్లెల్లో, పట్టణాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుచేశామన్నారు. క్రీడా ప్రాంగణాలను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొంగళిపురుగులా వున్న ఖమ్మాన్ని సీతాకోకచిలుకలా మార్చామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 606 తెలంగాణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అర ఎకరం నుండి రెండు ఎకరాల స్థలాల్లో వసతులతో ఏర్పాటుచేసినట్లు, దీనితో ఓపెన్ స్థలాల రక్షణతో పాటు ప్రజలకు ఎంతో ఉపయోగమైన పార్కులు, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలకు కిట్ల పంపిణీ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కిట్లలో 75 టీ షర్ట్స్, క్రికెట్ పూర్తి కిట్, వాలీబాల్, నెట్స్, జిమ్పరికరాలు, స్కిప్పింగ్ తదితరాలు వున్నట్లు ఆయన అన్నారు. వార్డ్ స్థాయిలో ప్రతిభ వున్న పిల్లలను ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, కార్పొరేటర్ లు దండా జ్యోతి రెడ్డి, ముక్కాల కమల, బుర్రి వెంకట్ కుమార్, రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, పసుమర్తి రాం మోహన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.






# నువ్వేదో పొడుస్తావని నిన్ను గెలిపించలేదు: పొంగులేటి



**(మొదటిపేజీ తరువాయి..)** బీఆర్ఎస్ పార్టీ దగ్గర కుదవబెట్టి బీఆర్ఎస్ పార్టీలో చేరిన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని పాలేరు నియోజకవర్గ ప్రజలు తరిమికొట్టాలని మాజీ ఎంపీ, కాంగ్రెస్ ఎన్నికల ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లిలోని ఓ ఫంక్షన్ లో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. తొలుత మండల పర్యటనకు విచ్చేసిన పొంగులేటికి బైక్ ర్యాలీతో ఘనస్వాగతం పలికారు. పార్టీ నాయకులు కండువలు కప్పి పొంగులేటిని ఘనంగా స్వాగతం పలికారు. సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నువ్వేదో పొడుస్తావని నిన్ను పాలేరు ప్రజలు ఎమ్మెల్యే గా గెలిపించలేదని ఆరోపించారు.అప్పనంగా వచ్చిన డబ్బులతో విర్రవీగాలని చూస్తున్నావు, నీ ఉడుత ఊపులకు ఎవరు భయపడని అన్నారు. ఎన్ని డబ్బులు సంచులు తెచ్చావని పాలేరు ప్రజలు నిన్ను గెలిపించారో గుర్తుకు తెచ్చుకో అని ప్రశ్నించారు.నీ అహంకారం, మదం పట్టిన మాటలు, అధికారం తో కాంగ్రెస్ ను నిర్వీర్యం చేసేస్తా అనుకుంటున్నావ్, అది నీ వల్ల అవుతుందన్నారు. కాంగ్రెస్ సర్పంచులు, ఎంపీటీసీ, కార్యకర్తలను బెదిరించి బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. మీరు తీసుకెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు మీ వెంట ఉంటారా..? ఎన్ని రోజులు ఉంటారో కాపాడుకోవాలని, తల్లి ఇంటి నుంచి అలిగిపోయినంత మాత్రానా మీ ఇంటివాడు అవుతాడని అనుకోవడం మీ మూర?త్వం అని అన్నారు. మా బిడ్డలు మళ్లీ సొంత గూటికి వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నయాని స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రకటించిన 6గ్యారంటీలు పేదల ఇంటి ముందుకే వస్తాయని, కేసీఆర్ పాలనలా కాకుండా కచ్చితంగా అమలు చేస్తామని హామినిచ్చారు. మీ ముఖాలకు పరీక్షలు నిర్వహించలేని దుస్థితి లో ఉన్నారని ఆరోపించారు. కచ్చితంగా అతి త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, వచ్చిన కొద్ది రోజులకే అన్ని ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి, అన్ని పోస్టులను భర్తీ చేస్తామన్నారు. అంతే కాకుండా గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు.

### పాలేరులో గెలిచి తీరుతాం: పొంగులేటి

ప్రజలకు ఏం కావాలో .... వాళ్లు ఏం కోరుకుంటున్నారో కాంగ్రెస్ పార్టీకి బాగా తెలుసు... వారి ఆకాంక్షలకనుగుణంగానే హామీలిస్తాం... వాటిని అధికారంలోకి వచ్చాక చేసి చూపుతాం... కర్ణాటక ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకున్నాం.... తెలంగాణలోనూ అధికారం వచ్చాక ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్, ఎన్నికల కమిటీ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ అనేక హామీలిచ్చామని ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకున్నామని తెలిపారు. ఇళ్లు లేని ఎంతోమంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలిపారు. ఇప్పుడు కూడా ఆరు గ్యారంటీలు ఇచ్చామని అధికారమొచ్చాక వాటిని అమలు చేసి చూపుతామని పేర్కొన్నారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని పార్టీలోని ప్రతి నాయకుడికి, కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇంకో ఆరవై రోజులు కష్టపడి పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకువస్తే తమతో పాటు తమను నమ్ముకున్న ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందని సూచించారు. సోనియమ్మ ప్రకటించిన ఆరుగ్యారంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత ప్రతిఒక్క కార్యకర్తపై ఉందని తెలిపారు. ఈ సమావేశంలో పొంగులేటితో పాటు పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ లు బచ్చలకూర జ్యోతి, కోండ్రు విజయలక్ష్మి, రామకృష్ణ, మాగి పుల్లయ్య, ఈపూరి సుజాత, ఎంపీటీసీ లు ఉసిరికాయల లక్ష్మయ్య, కట్టెకోల సుధాకర్, మాజీ జెడ్పీటీసీ లు మీసా ముత్తయ్య, కుక్కల హనుమంతరావు, సీనియర్ నాయకులు చాగంటి నారాయణ, ఆరెకట్ల గురవయ్య, దండా సత్యనారాయణ, మాజీ సర్పంచ్ లక్కం ఏడుకొండలు, వార్డు మెంబర్లు బుజ్జిమళ్ల హైమవతి, నిమ్మగడ్డ గౌరీ, పి. నాగిరెడ్డి, వాకా బేబి, చిదుముల మానస, చిలకల సీతారావమ్మ, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, చెర్వు స్వర్ణ, వాకా శ్రీనాథ్, మామిడి వెంకన్న, జాన్ రెడ్డి, రాయపూడి నారాయణ రావు, శ్రీను, ముక్కంటి, కన్నయ్య, రామరావు, మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, సైదులు, వాసు, కన్నా రెడ్డి, ఖాజా తదితరులు ఉన్నారు.

### ముస్లింల సమస్యపై వెంటనే స్పందించిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నేలకొండపల్లి మండలంలోని చెరువు మాదారం గ్రామంలోని ముస్లిం సోదరుల ఖబరస్తన్లో పెద్ద గుంటలు ఉండి వర్షపు నీరు నిలువ ఉండటమే కాక చనిపోయిన ముస్లిం ల అంతక్రియలకు ఇబ్బందిగా ఉన్న విషయం గ్రామస్థుల ద్వారా తెలుసుకున్న అన్వర్ ఫౌండేషన్ చైర్మన్ జిలానీ చెరువు మాధారం ముస్లిం సోదరులతో కలిసి మాజీ ఎంపీ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ఖబ్రస్తాన్ కు 500 ట్రక్కుల మట్టి తోలించమని, ముస్లింల కొరకు ఒక షాదీఖానా కావాలని అడిగిన వెంటనే స్పందించి రెండు రోజులలో ఖబరస్తాన్లో మట్టి ఫిల్లింగ్ చేపిస్తానని, వచ్చేది ఇందిరమ్మ రాజ్యం అని మన ప్రభుత్వము వచ్చిన వెంటనే షాదీఖానా కట్టిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా శ్రీనన్నకు కమిటీ సభ్యులు సుభాని, రియాజ్, ఖలీల్,ఇంతియాజ్ తదితర ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.



# గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందజేసిన ఎంపీపీ దొడ్డ

## పేదల సొంతింటి కలే, కెసిఆర్ ధ్యేయం

**తల్లాడ అక్టోబర్ 03 (విజయం న్యూస్)**

అన్నారు గూడెం గ్రామంలో శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు ఆయన గృహలక్ష్మి పథకం క్రింద ఎంపికైన లబ్ధిదారులకు ఆయన మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమాన్ని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు వివిధ రూపాలలో అందజేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరి ఏ రాష్ట్రంలో అమల కావడంలేదని ఈ సందర్భంగా ఆయన



తెలియజేశారు. సంక్షేమ ఫలాలు నియోజకవర్గంలో అందించేందుకు అహర్నిశలు కష్టపడుతూ నిరంతర ప్రజాశ్రామికుడిగా మన ప్రియతమ నేత సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ముందు వరుసలో ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఆయన కృషికి, పట్టుదలకు కానుకగా మరోసారి ఆయన నాయకత్వాన్ని అత్యధిక మెజారిటీతో, ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరచాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ చిన్న శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు సుంకర రోశయ్య, పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గొడ్ల ప్రభాకర్, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్నపల్లి పిచ్చయ్య, శ్రీనివాసరావు, ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ హుస్సేన్ బేగ్, ఎస్ కే జానీ యువజన నాయకులు ఇస్నపల్లి పెద్దకృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకూ పొంగులేటి ప్రసాద్ రెడ్డి దంపతులు...!

### తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం

**(తిరుమలాయపాలెం-విజయంన్యూస్):**

గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి





ప్రసాద్ రెడ్డి దంపతులు తిరుమలాయపాలెం మండలంలోని మహ్మదాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలు చేయబోయే సంక్షేమ పథకాలను కరపత్రాన్ని అందజేసి వివరించారు. వృద్ధులను, వికలాంగులను, మహిళలను, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారం చేపట్టాక ఆ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని రాబోవు రెండు నెలల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారమని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలోని అన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో



రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, బెల్లం శ్రీను తదితరులున్నారు.



## వరపర్ల ప్రమోదుకు అశ్రునివాళి..

**తల్లాడ అక్టోబర్ 03 (విజయం న్యూస్)**

తల్లాడ మండలం మంగాపురం గ్రామానికి చెందిన వరపర్ల ప్రమోద్ ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై సోమవారం మృతి చెందగా వైరా గ్రామంలో విషాదఛాయలు అల్లుకున్నాయి. అందరితో తలలో నాలుకలా ఉండే వ్యక్తి మంచితనానికి మారుపేరుగా నిలుస్తూ అందరికీ సయా సహకారాలు అందించే వ్యక్తి మరణించడంతో కాలనీవాసులు విచారణ వ్యక్తం చేశారు. సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరి సుధాకర్ ప్రమోద్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ఎర్రి నరసింహారావు, గుజ్జర్లపూడి చింటూ, విజయభాస్కర్ , ముగితాల శ్రీను , ముగితాల జయరాజ్, వేము అజయ్,అవర్లపూడి అంతోని, అమర్లపూడి కృష్ణ , వరపర్ల మనోజ్, వరపర్ల చిన్నప్ప, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## 15శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి

**ఏన్కూరు, అక్టోబర్ 3(విజయం న్యూస్):**



15శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని టిఎస్ పిఆర్టియు మండల అధ్యక్ష కార్యదర్శులు చింతారాజు, బత్తుల వెంకటేశ్వర్లు కోరారు. ఎంతోకాలంగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదురుచూస్తున్న పిఆర్సి కమిటీని ప్రభుత్వం నియమించడం హర్షనీయం అయినప్పటికీ మధ్యంతర భృతికి కేవలం 5శాతం ప్రకటించడం శోచనీయమన్నారు. ఉద్యోగ సంఘ నాయకులతో ఎలాంటి చర్చలు లేకుండా కేవలం 5 శాతం ఐఆర్ ప్రకటిస్తూ ఉత్తర్వులు విడుదల చేయడంతో వేతన జీవులు నిరాశకు లోనయ్యారని అన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి 15 శాతానికి తగ్గకుండా మధ్యంతర అభివృద్ధిని ప్రకటించేలా కృషి చేయాలని వారు కోరారు.

# ఇల్లందులో బిఆర్ఎస్‌కు గడ్డుకాలం..

**రోజురోజుకు పెరుగుతున్న అసంతృప్తులు**
**పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటున్న ఎమ్మెల్యే వర్సెస్ చైర్మన్ పోరు**
**హరిప్రియకు టికెట్ ఇవ్వద్దంటూ హైదరాబాద్‌లో పంచాయతీ**
**పలువురు పార్టీ పెద్దలను కలిసిన వ్యతిరేక వర్గం**
**బీఫాం ఇవ్వకుండా పోరాడుతామంటున్న అసమ్మతి శిబిరం**
**తేలికగా తీసుకుంటున్న ఎమ్మెల్యే, ఆమె వర్గం**
**ఇలాగే కొనసాగితే బిఆర్ఎస్ ఒడ్డుకు చేరడం కష్టం**
**కాంగ్రెస్ గెలుపుకు దోహదపడే పరిణామం**

**(ఇల్లందు-విజయం న్యూస్):**

**ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది. ప్రస్తుతం ఆ పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది. రోజురోజుకు అసంతృప్తులు పెరుగుతున్నారు. ఏకంగా పార్టీ అధిష్టానం ముందే పలువురు సీనియర్లు స్థానిక ప్రజాప్రతినిధులు ఇవ్వద్దంటూ మొరాయించడం విశేషం. మంత్రి హరీష్ రావు వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యమని ఇచ్చినట్లు తెలుస్తుంది .. ఈ పంచాయతీ ఇలాగనే కొనసాగితే బిఆర్ఎస్ కు మనుగడ ఉండే అవకాశం లేదు. ఈ నేపథ్యంపై విజయం ప్రత్యేక కథనం...**

అధికార పార్టీకి ఇల్లందులో భారీగా గండి పడే అవకాశం ఉంది. సొంత పార్టీ నేతలే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఎమ్మెల్యే భర్త హరిసింగ్ షాడోలా వ్యవహరిస్తూ సొంత పార్టీ నేతల పైనే కేసులు పెట్టారని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, ఈ విషయాన్ని పార్టీ పెద్దలకు, మంత్రులకు క్షుణ్ణంగా వివరించినట్లు తెలుస్తోంది. పదుల సంఖ్యలో స్థానిక ప్రజాప్రతినిధులు హరిప్రియ దంపతులకు టికెట్ నిరాకరించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై పార్టీ నిర్ణయం ఏ విధంగా ఉంటుందో తెలియదు కానీ వర్గ పోరు భగ్గుమంటుంది. మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, రైతు జిల్లా సమన్వయ సమితి సభ్యుడు సీనియర్ నాయకుడు పులిగళ్ళ మాధవరావు తో పాటు వారి అనుచరుల బృందం పదుల సంఖ్యలో సర్పంచులు వార్డు కౌన్సిలర్లు హైదరాబాద్ వెళ్ళి



అధిష్టానం ముందు మొరపెట్టుకున్నారు టిఆర్ఎస్ పార్టీలో ఆ ఇద్దరు నాయకులు కీలకము కానున్నారు..పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిన అవసరం ఉంది .బీఫామ్ ఇవ్వకుండా అడ్డుకుంటామని పరోక్షంగా వ్యతిరేక వర్గం చెప్పుకుంటుంది. ఇదిలా ఉంటే బి ఆర్ ఎస్ ఇల్లెందులో మనుగడ లేదని అభిప్రాయం రాజకీయ విశ్లేషకులు ద్వారా తెలుస్తుంది. ఇకపోతే కాంగ్రెస్ నియోజవర్గంలో దూసుకుపోతుంది. నియోజకవర్గంలో బలమైన పార్టీగా కాంగ్రెస్ అవతరించింది . ఓటు బ్యాంక్ పక్క కాంగ్రెస్ కు గాలి రాష్ట్రంలో వీస్తుంది .ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గడపగడప కార్యక్రమం చేపట్టింది .ప్రతిరోజు గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం చేస్తూ మేనిఫెస్టో ను ప్రజలకు వివరిస్తున్నారు . నిజం చెప్పాలంటే మొత్తానికి ప్రచారం నిర్వహిస్తుంది. మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య రెండు నెలల నుండి గడపగడప కార్యక్రమాన్ని చేపడుతూ కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహాన్ని నింపుతున్నారు. మరి టిఆర్ఎస్ పరిస్థితి ఏంటి అంటే ఈ పంచాయతీలు సద్దుమనగాలంటే ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉంది. అది జరిగే పని కాదని ప్రస్తుత రాజకీయ నేపథ్యాన్ని చూస్తే అర్థమవుతుంది. ఫలితంగా కాంగ్రెస్ గెలుపు సునాయసమని విశ్లేషకులు భావిస్తున్నారు .మెజార్టీ ఎంత అనేది అంచనా వేయలేకపోతున్నారు. నోటిఫికేషన్ పడ్డాక బిఆర్ఎస్ లో పరిస్థితిలు మారుతాయో లేదో వేచి చూడాలి.

# నేలకొండపల్లి కేంద్రంగా గర్జించిన కాంగ్రెస్

**నిరుద్యోగ దీక్ష చేపట్టిన రాయల నాగేశ్వరరావు**


**సంఘీభావం తెలిపిన వందలాధి మంది కాంగ్రెస్ నేతలు, సీపీఐ,సీపీఎం నాయకులు**

**నిరుద్యోగులకు కుచ్చుటోపి పెట్టిన బీఆర్ఎస్**

**రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ కు బుద్ది చెప్పే బాధ్యత నిరుద్యోగులదే**

**దీక్ష ప్రారంభ సభలో జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్**

**కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం: రాయల**



**(నేలకొండపల్లి-విజయంన్యూస్)**

పాలేరు నియోజకవర్గంలో నేలకొండపల్లి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమరశంఖం పూరించింది.. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు ఒక్క రోజు దీక్ష చేపట్టారు. ఆయన దీక్షకు జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు దీక్షకు సంఘీభావం తెలపగా, మిత్రపక్ష పార్టీలైన సీపీఎం, సీపీఐ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. ముందుగా నేలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ పొట్టి శ్రీరాములు సెంటర్ నందు కేసీఆర్ ప్రభుత్వంలో మోసపోయిన నిరుద్యోగులకు మద్దతుగా పాలేరు నియోజకవర్గ టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు చేపట్టిన నిరుద్యోగ నిరసన దీక్షను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ నియామకాల్లో అవకతవకలపై ఉద్యమిస్తూనే ఉన్నామని, టీఎస్పీఎస్సీని ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చుకుందన్నారు. రాజకీయాల్లో పదవులు ఇవ్వలేని వారికి బోర్డు సభ్యులుగా నియమించారని, .గుమస్తా స్థాయి లేని వారు గ్రూప్-1 పరీక్ష ఎలా నిర్వహిస్తారాని..? ప్రశ్నించారు. పేపర్ లీకేజీ జరిగినప్పుడే టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేసి అర్హులను నియమిస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. నియామకాలు చేపట్టాల్సిన బోర్డులోనే శాశ్వత నియామకాలు లేవని దుయ్యబట్టారు. ఈ నిర్లక్ష్యానికి కారణం సీఎం కేసీఆర్ భాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం రాగానే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన సీఎం కేసీఆర్, ఇప్పటి వరకు తొమ్మిదన్నర ఏండ్ల కాలంలో 100 పోస్టులను కూడా ఇవ్వలేకపోయారని ఆరోపించారు. ఇప్పటికి నిరుద్యోగులకు మాయమాటలు చెబుతూ కాలం గడుపుతున్నారని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భ్రుతి ఇస్తామని తెలంగాణ రాకముందు జరిగిన బహిరంగ సభలో చెప్పిన సీఎం కేసీఆర్, గడిచిన 10ఏండ్ల నుంచి ఒక్కరికి కూడా నిరుద్యోగ భ్రుతిని ఇవ్వలేదన్నారు. ఉద్యోగాల కల్పన కోసం నోటిఫికేషన్లు వేయడం, పరీక్షలు పెట్టడం బీఆర్ఎస్ పార్టీ నాయకుల కోసం పేపర్ల లీకులు చేయడం మాకేం సంబంధం లేదని చేతులు దులుపుకోవడం సీఎం కేసీఆర్ నైజంగా మారిందన్నారు. పదోతరగతి పరీక్షలను సైతం పేపర్ లీకులు చేసిన దరిద్రపు పరిపాలన సీఎం కేసీఆర్ పాలన అని దుయ్యబట్టారు. ఇలాంటి ప్రభుత్వంలో నిరుద్యోగులు, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కచ్చితంగా నిరుద్యోగులు రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కు, ఆయన పార్టీ అభ్యర్థులను తరిమికొట్టాలని, ఘోరంగా ఓడించాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన మొదటి సంవత్సరంలోనే 2లక్షల పోస్టులను భర్తి చేస్తామని హామినిచ్చారు. అనంతరం



స్వాతంత్ర్య సమరయోధుడు కొత్త జనార్దన్ రావు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.. కాగా నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో రహదారిపై రాస్తోరోకో నిర్వహించారు. సుమారు గంటపాటు రాస్తోరోక చేయడంతో ట్రాపిక్ అంతరాయం కల్గింది. పోలీసులు నాయకులను అదుపులోకి తీసుకోవడంతో కొంత ఉద్రిక్తత వాతావరణం నేలకొంది. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ అధ్యక్షులు మమ్మద్ జావిద్, పొంగులేటి ప్రసాద్ రెడ్డి,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, యస్.టి అధ్యక్షులు మాలోతు రాందాస్ నాయక్, వైరా టీపిసిసి సభ్యులు వడ్డె నారాయణరావు, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, ముదిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని రమేష్ బాబు,సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, నేలకొండపల్లి యంపీటీసి దోసపాటి కల్పన,రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి, ఎండీ.హాఫీజుద్దీన్, పెంద్ర అంజయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి రాంరెడ్డి, బిచ్చాల భిక్షం, మద్ది వీరారెడ్డి, ఉన్నం రాజశేఖర్,నెల్లూరి భద్రయ్య, మామిడి వెంకన్న, కేతినేని వేణు, కట్టెకోల నాగేశ్వరరావు, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు, పగిడికత్తుల సుదర్శన్, యడవల్లి నాగరాజు,గండు సైదులు,బెల్లంకొండ శరత్, బెల్లిశ్రీశైలం, బిచ్చాల అన్వేష్,కట్టెకోల సుధాకర్, కట్టెకోల



నాగార్జున, సూరేపల్లి రవి,గుగులోత్ మోహన్, రమేష్ రెడ్డి, మీరా, బొంగా నాయక్, వీరభద్రం, మాదవ్ రెడ్డి, లచ్చునాయక్, బీసీసెల్ మండల అధ్యక్షుడు రాములు, ఆలేటి రాంబాబు, పాపారావు, సైదానాయక్ తదితరులు ఫాల్గొన్నారు.

# పాలేరు బీఎస్పీ అభ్యర్థిగా అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్

- అభ్యర్థిత్వాన్ని ఖారారు చేసిన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- హర్షం వ్యక్తం చేస్తున్న పాలేరు నియోజకవర్గ ప్రజలు

**(కూసుమంచి-విజయంన్యూస్)**

పాలేరు నియోజకవర్గ బీఎస్పీ (బహుజన సమాజ్ పార్టీ) ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ ఖరారయ్యారు. హైదరాబాదులోని లకిడికపూల్ పార్టీ ఆఫీస్ లో ఏడు రాష్ట్రాల కో-ఆర్డినేటర్ ఎంపీ గౌతమ్ రాంజీ, రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 20 మందితో తొలి జాబితాను విడుదల చేశారు. అందులో డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ పేరును ప్రకటించడంపై పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తప్పకుండా పాలేరులో బిఎస్పీ జెండా ఎగర వేసేందుకు సైనికుల కృషి చేస్తామని పేర్కొంటున్నారు. అయితే గత ఏడాది నుంచి అల్లిక వెంకటేశ్వరరావు పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా కలియతిరుగుతున్నారు. బహుజనులను లక్ష్యంగా చేసుకున్న అల్లిక వెంకటేశ్వరరావు సుమారు 80గ్రామ పంచాయతీల్లో పర్యటించారు. ప్రజలందరిని కలిసి బీఎస్పీ పార్టీ లక్ష్యం ఏంటో ప్రజలకు



వివరించారు. తనను గెలిపించాలని కోరారు. దీంతో ఇప్పటికే బహుజన నినాదం వచ్చినట్లు ప్రజలు చెబుతున్నారు.

## ప్రజా ఉద్యమాల నుంచి అభ్యర్థిగా

డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ ఖమ్మం జిల్లాలో పేరొందిన గొప్ప బహూజన ఉద్యయ నాయకుడు. 1973లో ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామంలో జన్మించిన ఆయన అత్యంత నిరుపేదకుటుంబానికి చెందిన వాడు. ఆయన చిన్ననాటి నుంచే ప్రజా ఉద్యమాల పట్ల ఆకర్షితులయ్యారు. తన చుట్టూ జరిగే అన్యాయాలను ఎదురించేవారు. ఎంతటివారైన వారితో పోరాడేవారు. దేనికి వేరవని మనస్వత్తంతో ప్రజల కోసం కమ్యూనిష్ట్ ఉద్యమాల వైపు మళ్లారు. అక్కడ వర్గ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు. అయితే కుల నిమ్మూలన జరుగకుండా ఈ దేశంలో వర్గ పోరాటం చేయడంలో అర్థం లేదని గ్రహించి జన జీవన స్రవంతిలోకి వచ్చారు. కొంత కాలం తన స్వగ్రామం గూడురుపాడు వ్యవసాయం చేశారు. ఆ తర్వాత దళారీల బేడద వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నరాని గ్రహించారు. అనంతరం ఆయన హర్షిణి డెవలపర్స్ పేరుతో సంస్థ ప్రారంభించి వేలాది మందికి ఉద్యోగ ఉపాధి కల్పించారు. అది కూడా తనకు తృప్తి ఇవ్వకపోవడంతో తిరిగి రాజకీయాల్లోకి వచ్చారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపుతో బీఎస్పీలో చేరారు. బహుజనులు రాజాధ్యి కారం రానిదే ఈ దేశంలో బీసీ ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగదని విస్తృతంగా బీఎస్పీ బలోపేతం చేసే దిశగా పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో గ్రామ గ్రామన తిరుగుతున్నారు.

